ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 26-9-2025 సంపుటి : 1 సంచిక :103 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారత్ - పాకిస్తాన్ యుద్ధాన్ని నేనే ఆపా

భారత్ - పాకిస్తాన్ యుద్ధం పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.



భారత్ - పాకిస్తాన్ యుద్ధం పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఐక్యరాజ్య సమితి లో ట్రంప్ ప్రసంగించారు. భారత్ - పాకిస్తాన్ మిగతా 2లో

## నోబెల్ బహుమతి కావాలంటే ట్రంప్ ఆ పని చేయాలి: మెక్రాన్

నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగ ఉవ్విళ్లూరుతున్న సంగతి తెలిసిందే.



నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగ ఉవ్విళ్లూరుతున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ మిగతా 2లో

## భారత్ ఎప్పటికీ పశ్చిమ దేశాలతో బలమైన సంబంధాలు కలిగి ఉండాలి"

భారత్‌పై అమెరికా సుంకాల విధింపును సమర్థించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీ..యూటర్న్ తీసుకున్నారు.



భారత్‌పై అమెరికా సుంకాల విధింపును సమర్థించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీ.. యూటర్న్ తీసుకున్నారు. ఈ క్రమంలో..రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తూ మిగతా 2లో

## సీఎం దృష్టి పెట్టారు.. పనులన్నీ అయిపోతాయి



- ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.
- సీఎం చంద్రబాబు ఆక్వా రంగాన్ని జోన్, నాన్ జోన్‌గా విభజించి అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఆయన తెలిపారు.
- ఆక్వా రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రర్ అవ్వాలని, రిజిస్ట్రర్ అయిన రైతులకు మాత్రమే సబ్సిడీ విద్యుత్ యూనిట్‌కు రూ. 1.50 వర్తిస్తుందని తెలిపారు.

ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని

## టీడీపీ ప్రభుత్వ వేధింపులపై

# వైసీపీ 'డిజిటల్ బుక్'

### ఎవరైనా అలా చేస్తారా...?

### పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన జగన్

### నారా లోకేశ్ రెడ్ బుక్‌కు కౌంటర్‌గా రూపకల్పన

### తిరిగి అధికారంలోకి వచ్చాక లెక్కలు సరిచేస్తాం

ఫిర్యాదుల కోసం వెబ్‌సైట్, ఐవీఆర్ఎస్ నంబర్ ఏర్పాటు

15 నెలల కూటమి పాలనపై తీవ్ర విమర్శలు చేసిన జగన్

యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వైఎస్ జగన్ పిలుపు నిచ్చారు.

వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలకు ఆయన కీలక సూచనలు చేశారు.

దళారులతో చేతులు కలిపి ప్రభుత్వమే యూరియాను పక్కదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.

బుద్ధి ఉన్నవాడెవడైనా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అమ్ముతాడా? అని ప్రశ్నించారు.

ప్రైవేటు రంగం నుంచి ఏదీ పేదలకు అందదన్నారు.

అమరావతిలో కనీస సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు పెడతామంటున్నారని. కానీ మెడికల్ కాలేజీలకు రూ.5వేల కోట్లు పెట్టలేమంటూ అమ్మేస్తున్నారని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.

కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్ లాంచ్ చేశామని తెలిపారు.

ఎవరికి అన్యాయం జరిగినా ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయిస్తామన్నారు.



"అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు న్యాయం చేస్తాం. కార్యకర్తల కారణంగానే 40 శాతం ఓట్ బ్యాంక్. నియోజకవర్గ స్థాయిలో అనుబంధ సంఘాలు ఏర్పాటు చేయాలి. సంక్రాంతి నుంచి కార్యకర్తలకు ఐడీ కార్డులు ఇస్తాం. ప్రతి కార్యకర్త డేటా ఆఫీస్‌లో ఉంటుంది." అని జగన్ పేర్కొన్నారు.

యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వైఎస్ జగన్ పిలుపు నిచ్చారు. వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలకు ఆయన కీలక సూచనలు చేశారు.దళారులతో చేతులు కలిపి ప్రభుత్వమే యూరియాను

## వారికిచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోంది



- అమరావతిలో సీఆర్డీఏ భవన నిర్మాణ పనులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరిశీలించారు.
- దసరా సందర్భంగా ఈ భవనాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు.
- ఈ క్రమంలో విద్యుత్ సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

అమరావతిలో సీఆర్డీఏ భవన నిర్మాణ పనులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మిగతా 2లో

## ఆయన అంతే.. మన దురదృష్టం

### శాసనమండలిలో అనధికార విగ్రహాలపై తీవ్ర చర్చ

వైఎస్ విగ్రహాలపై టీడీపీ సభ్యుల ఆరోపణలు

నిరసనగా సభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష నేత బొత్స

చంద్రబాబు నాయుడు ఎప్పుడు సీఎం అయినా ప్రైవేట్.. ప్రైవేట్ అంటారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు.

పీపీపీ విధానంలోకి మెడికల్ కాలేజీ లను తీసుకురావడాన్ని ఆయన తప్పుబట్టారు.



చంద్రబాబు నాయుడు ఎప్పుడు సీఎం అయినా ప్రైవేట్.. ప్రైవేట్ అంటారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు.పీపీపీ విధానంలోకి మెడికల్ కాలేజీ లను తీసుకురావడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రైవేటు అనే ఆలోచన రావడమే ఈ రాష్ట్రానికి దురదృష్టకరమని విమర్శించారు. రూ.2లకే కిలో బియ్యం ఇచ్చారని ఎన్టీఆర్ మహానుభావుడని అనుకుంటున్నామని మిగతా 2లో

## అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా



సింగరేణి గ్రాస్ లాభాలపై కార్మికులకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత.

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలతో ఒక్కో కార్మికుడు లక్ష రూపాయల చొప్పున నష్టపోయారన్నారు.

శ్రీరాంపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు కవిత. సింగరేణి కార్మికులు, మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చారు.

సింగరేణి గ్రాస్ లాభాలపై కార్మికులకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు మిగతా 2లో


## మత్స్యకారులతో త్వరలో సమావేశం

### ప్రజారోగ్య విప్లవం ఆయుష్మాన్ భారత్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

ఆ క్రమంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.

మత్స్యకారుల సంక్షేమం కోసం తాము ప్రాధాన్యమిస్తామన్నారు.



అమరావతి, సెప్టెంబర్ 24: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తాము ప్రాధాన్యమిస్తామన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన మిగతా 2లో

## జీఎస్టీతో కేంద్రం పేదల రక్తం తాగింది



- జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగిందని, శవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జీఎస్టీ వేశారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.
- జీఎస్టీ తగ్గించిన కేంద్రం మీ చావు మీరు చావండి అన్న విధంగా వ్యవహరిస్తోందని, సంక్షేమం మొత్తం రాష్ట్రాల మీద రుద్దుతున్నారని ఆయన విమర్శించారు. మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను

# గడపగడపకూ వివరించాలి

### హంతకుడే సంతాప సభ పెట్టినట్టు ఉంది కాంగ్రెస్ తీరు

### పల్లెల్లో గులాబీల జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలి

### రేవంత్‌రెడ్డికి తెలంగాణ కంటే.. పొరుగు రాష్ట్ర ప్రయోజనాలే ఎక్కువా?

పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభిస్తుంది.. ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: హరీశ్ రావు

కాంగ్రెస్ తీరు.. హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఉందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.

కృష్ణా జలాల వాటాపై సీఎం రేవంత్‌రెడ్డిది ఒక మాట.. మంత్రి ఉత్తమ్‌ది మరో మాట అని ఎద్దేవా చేశారు.

"అవగాహన లేని సీఎం, నీళ్ల మంత్రి ఉండటం మన దౌర్భాగ్యం. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది భారత రాష్ట్ర సమితి.. ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్.

ఏపీ సీఎం చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు.

కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న ఆల్మట్టి ఎత్తు పెంపుపైనా మౌనం వహిస్తున్నారు.

రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రయోజనాల కంటే. పొరుగు రాష్ట్ర ప్రయోజనాలే ఎక్కువా?"

అని హరీశ్‌రావు ప్రశ్నించారు

కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను గడపగడపకూ వివరించాలని సూచనస్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ తీరు.. హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఉందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.కృష్ణా జలాల వాటాపై సీఎం రేవంత్‌రెడ్డిది ఒక మాట.. మంత్రి ఉత్తమ్‌ది మరో మాట అని ఎద్దేవా చేశారు."అవగాహన లేని సీఎం,

"నీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు?. కనీస అవగాహన లేకుండా ఎలా మాట్లాడుతున్నారు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు.



నీళ్ల మంత్రి ఉండటం మన దౌర్భాగ్యం. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది మిగతా 2లో

## ఇంకా రెండేళ్లు వేచి ఉండాలి



- గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాద్ నార్సింగి దగ్గర 23 కిలోమీటర్ల మేర సోలార్ సైకిల్ ట్రాక్ ని నిర్మించిన విషయం తెలిసిందే
- హెచ్ఎండీఏ నిర్మించిన ఈ సోలార్ సైకిల్ ట్రాక్ దేశంలోనే మొదటిది.
- దాదాపు రూ. 90 కోట్ల వ్యయంతో ఈ ట్రాక్‌ను నిర్మించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాద్ నార్సింగి దగ్గర 23 కిలోమీటర్ల మేర సోలార్ సైకిల్ ట్రాక్ ని మిగతా 2లో

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నీ ఘన స్వాగతం పలికిన వైస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు.

**కావలి: గాయత్రి వార్తలు**

కావలికి విచ్చేసిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి...
నిన్న తాడేపల్లిలోని వైస్సార్సీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి...నేడు విజయవాడ నుండి కావలికి విచ్చేయుచున్న విషయాన్ని తెలుసుకున్న వైస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు..
తమ నాయకుడికి ఘన స్వాగతం పలుకుటకు కావలి రూరల్ మండలం రుద్రుకోట బైపాస్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్దకు చేరుకున్న వందలాది మంది వైస్సార్సీపీ క్యాడర్ ..రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదంతో భారీ కార్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన వైస్సార్సీపీ నాయకులు..రుద్రుకోట వద్ద మొదలైన ర్యాలీ మూసునూరులోని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటి వద్ద వరకు సాగింది..ఇంటి దగ్గర ప్రతాప్ కుమార్ రెడ్డి కోసం ఎదురుచూస్తున్న వైస్సార్సీపీ క్యాడర్ మరియు అక్కచెల్లమలు మాజీ ఎమ్మెల్యే ఇంటి వద్దకు రాగానే హారతలు పట్టి , దిష్టి తీసి తమ భుజాల మీద మోసుకుంటూ ఇంటిలోకి స్వాగతం పలికిన వైస్సార్సీపీ కార్యకర్తలు..తన కోసం తరలివచ్చిన వైస్సార్సీపీ నాయకులను , కార్యకర్తలను మరియు అభిమానులను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు..



# ఘనంగా డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్

**కావలి : గాయత్రి వార్తలు**

స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది కళాశాలలు, మరియు పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులను స్వాగతించడానికి, వారి ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త స్నేహితులను చేసుకోవడానికి మరియు సంస్థలో ఒకరిగా భావించడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఈ వేడుకలలో సాంస్కృతిక ప్రదర్శనలు, స్వాగత ప్రసంగాలు, మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసి సమయాన్ని ఆస్వాదించేందుకు అనువైన వాతావరణం ఉంటుంది విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు . అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది కళాశాల లేదా పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులను స్వాగతించడానికి, వారికి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడానికి, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడానికి మరియు సీనియర్లు, జూనియర్ల మధ్య బంధాన్ని పెంపొందించడానికి నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ఈ రోజున, కొత్త విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదిక లభిస్తుంది మరియు వారు కళాశాల జీవితంలోని సవాళ్లను అర్థం చేసుకొని, కళాశాల కుటుంబంలో భాగమవుతారు



తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు , కళాశాల అడ్మిషన్స్ ఆఫీసర్ జి రమేష్ బాబు , డిప్లమా ప్రిన్సిపాల్ ఆర్ వి రమణయ్య, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి శివసాగర్ కుమార్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు కొంప ముంచిన కలుపు మందు





కొండ నాలుగు మందేస్తే ఉన్న నాలుక ఊడింది అన్న సామెత మాదిరిగా తయారైంది ఓ రైతు పరిస్థితి. వరి చేలో పెరిగిన కలుపును తొలగించేందుకు ఫెర్టిలైజర్ షాపు యజమాని ఇచ్చిన కలుపు మందు పిచికారీ చేసిన రైతు తన మూడెకరాల పంటను నష్టపోయిన ఘటన చోటు చేసుకుంది. రైతు కొత్తూరు చెన్నకేశవరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి కుక్కునూరు మండలంలోని తొండిపాక గ్రామానికి చెందిన చెన్నకేశవరావు మూడు ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నాడు వరి పంటలో కలుపును తొలగించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు గ్రామంలో శ్రీ సాయి ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో కలుపు మందును కొనుగోలు చేశాడు. అయితే ఆ కలుపు మందును పిచికారి చేయగా అది పని చేయలేదు ఇదే విషయమై సదరు ఫెర్టిలైజర్స్ దుకాణ యజమానికి తెలియపరచగా అతను కంపెనీ వారినీ పిలిపించి పంటను పరిశీలించారని అంతేకాక మరో మందును తెప్పిస్తామని చెప్పినట్టు రైతు పేర్కొన్నాడు. కాగా రైతు చెన్నకేశవరావు ఒకవేళ మందు ఆలస్యం అవుతుందనుకుంటే దున్ని మరల నారు వేస్తానని చెప్పగా అవసరం లేదు నేను ఖమ్మం నుంచి తెప్పిస్తాను ఆ మందు పని చేస్తుందని షాపు యజమాని పేర్కొన్నాడని రైతు వాపోయాడు కాగా కలుపు మందు కోసం ఎన్ని రోజులుగా వేచి చూసిన కలుపు మందు రాక పోగా వరి చేలో దట్టంగా కలుపు పెరిగి పంట ఎదుగుదల నిలిచిపోయిందని రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు ఇదేమిటి అని షాప్ యజమాని అడిగితే ఏం చేస్తావో చేసుకో అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు తనను నష్టపరిచిన రైతుపై అధికారులు చర్యలు తీసుకోవాలని అంతేకాక అతనిపై చట్టపరంగా పోరాడుతానని చెన్నకేశవరావు హెచ్చరించాడు

# శ్రీకాళహస్తిలో వరుసగా 62వ వారం కూడ డొక్కా సీతమ్మ అన్నదానం

– పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**

శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ గారి అన్నదాన కార్యక్రమం 62వ వారంలో భాగంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పేట బ్రదర్స్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే కృషిలో భాగంగానే ఈ 62 వ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక జనసేన నాయకులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తొట్టంబేడు మండలం ఉపాధ్యక్షుడు తేజ, లక్ష్మణ్, ప్రదీప్ కుమార్, మనీ, ముని చంద్ర, యాసీన్ భాష, రాజా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు బత్తెమ్మ, పద్మ ఇతరులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## కావలి మాజీ శాసన సభ్యురాలు , మాజీ పార్లమెంటు సభ్యురాలు స్వర్గీయ శ్రీమతి మాగుంట పార్వతమ్మ కుల ప్రథమ వర్ధంతి సందర్భంగా

**కావలి : గాయత్రి వార్తలు**

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీమతి మాగుంట పార్వతమ్మ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది..



## రాహు-కేతు పూజల్లో నారా బ్రాహ్మిణి

**గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో గురువారం నారా బ్రాహ్మిణి మరియు కుమారుడు దేవాన్ష్ బాబుతో కలిసి పాల్గొన్నారు. మొదట బొజ్జల బృందమ్మ, రిషితమ్మ మరియు ఆలయ అధికారులు సంయుక్తంగా ఆమెకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు.మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు.స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతాలాంబ తల్లిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



. దేవీ నవరాత్రుల శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ సీతాలాంబ తల్లిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ముందుగా వారిని దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ పాలమంగళం రవి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, కంటా ఉదయ్ కుమార్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్సీ సెల్ చింతా రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్రకి సత్కారం

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చింతా రాజేంద్ర ని, లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు అయిన వీరేంద్ర ఆచారి గురువారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని లింగమ నాయుడు పల్లి గ్రామంలో నివసిస్తున్న వీరేంద్ర ఆచారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



శ్రీకాళహస్తి పట్టణంలో పండిట్ దీన్ దయాళ్ శ్రీ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ మాట్లాడుతూ, దేశం కోసం, ధర్మ పరిరక్షణ కోసం, ప్రజల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడే పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అని గుర్తుచేశారు. ఆయన ఏకాత్మతా మానవతావాదం దేశ రాజకీయాలకు పునాది వేశాయని, యువత ఆయన ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండేటి గోపాల్, గరికపాటి రమేష్ బాబు, బొక్కసం కిరణ్ మణి, కన్నా వెంకటేశ్వర్లు, లింగాబత్తిన గోపాల్, వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దసరాకు విడుదల ముహూర్తం

రవితేజ కథానాయకుడిగా తెరకెక్కిన 'మాస్ జాతర' విడుదల తేదీని దసరా సందర్భంగా అక్టోబరు 2న ప్రకటించనున్నట్లు తెలిపారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఆయన, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మాస్ జాతర'. రవితేజకు జోడీగా శ్రీలీల నటించారు. భాను భోగవరపు దర్శకుడు. ఈ చిత్రం ఈ ఏడాది మే నెలలోనే విడుదల కావల్సి ఉండగా, ఆగస్టుకి వాయిదా పడింది. ఆగస్టులోనూ ఈ చిత్రం విడుదల కాలేదు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ బుధవారం సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తూ... దసరా రోజున 'మాస్ జాతర' విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆ వెంటనే ప్రచార కార్యక్రమాలు మొదలు పెడతామని ఆయన స్పష్టం చేశారు. విజయవంతమైన 'ధమాకా' తర్వాత రవితేజ - శ్రీలీల కలిసి నటించిన చిత్రమిది. రవితేజ పోలీసు అధికారి పాత్రలో సందడి చేయనున్నారు.

## 30 ఏళ్లకు జాతీయ అవార్డు...


# ఓ భావోద్వేగ క్షణం

"ముప్పై ఏళ్ల నా సినీప్రయాణంలో తొలి జాతీయ చలనచిత్ర అవార్డుని గెలుచుకోవడం ఒక భావోద్వేగ క్షణమ"ని అన్నారు నటి రాణీ ముఖర్జీ. 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' చిత్రంలో నటనకుగాను ఉత్తమ నటిగా ఈ పురస్కారం ఆమెను వరించింది. మంగళవారం జరిగిన 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో రాణికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డుని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం విలేకర్ల సమావేశంలో రాణీ ముఖర్జీ మాట్లాడుతూ.."నటిగా నా 30ఏళ్ల ప్రయాణంలో మొదటి జాతీయ అవార్డుని అందుకోవడం నిజంగా నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ గౌరవం నాకొక ప్రపంచం లాంటిది. నా జీవితంలో ఈ క్షణం కోసం ఎప్పుడూ కలలు కన్న నా దివంగత తండ్రికి దీనిని అంకితం చేయాలనుకుంటున్నాను. నేను ఈ రోజు ఆయనను చాలా మిస్ అవుతున్నాను. ఆయన ఆశీర్వాదం నా తల్లి నిరంతర సహకారం, ప్రేరణ నన్ను ఈ శ్రీమతి పాత్ర ద్వారా నడిపించాయని నాకు తెలుసు. నా అభిమానుల అచెంచలమైన ప్రేమ, మద్దతు నాకు గొప్ప ప్రేరణగా నిలిచాయి. ఈ అవార్డు మీ అందరికీ ఎంత ప్రత్యేకమో నాకు తెలుసు. మీరు ఎంత సంతోషంగా ఉన్నారో చూడటం నాకు అపారమైన ఆనందాన్నిస్తుంది"అని అన్నారు. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.."ఇది నార్వేలోని భారతీయ తల్లిని తన పిల్లల నుంచి బలవంతంగా వేరు చేసిన తర్వాత తిరిగి వారి సంరక్షణను పొందేందుకు అధికారులతో తల్లి చేసే పోరాటం. ఒక తల్లిగా దేవికా పాత్ర నాకు చాలా వ్యక్తిగతమైనది. ఈ చిత్రంతో మేము మాతృత్వ స్ఫూర్తిని గౌరవించడానికి ప్రయత్నించాము. మహిళలు ప్రతిరోజు తమలో మోస్తున్న నిశ్శబ్ద శక్తిని ఇది గుర్తు చేస్తుందని నేను ఆశిస్తున్నాన"ని పేర్కొన్నారు. అంతేకాదు రాణీ ముఖర్జీ అవార్డు ప్రదానోత్సవంలో తన కుమార్తె అదిరా పేరున్న ఒక బంగారు గొలుసు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



# 'జైలర్2' ఎప్పుడంటే?

రజనీకాంత్ కొత్త సినిమాలతో బిజీ అయిపోయారు. ఇప్పటికే పట్టాలెక్కిన 'జైలర్ 2' చిత్రీకరణలో పాల్గొంటూనే... మరోవైపు తదుపరి సినిమాల కోసం కథల్ని పక్కా చేయడంపై దృష్టిపెట్టారు. 'జైలర్ 2' షూటింగ్ కోసం కేరళ వెళ్లి తిరిగొస్తూ రజనీకాంత్... ఆ సినిమా విడుదల తేదీపై స్పష్టతనిచ్చారు. వచ్చే ఏడాది జూన్ 12న విడుదల చేస్తున్నట్లు తెలిపారు. విజయవంతమైన 'జైలర్'కి కొనసాగింపుగా 'జైలర్ 2' తెరకెక్కుతోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'జైలర్' ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకుపైగా వసూళ్లు కొల్లగొట్టి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ కలయికలోనే ఇప్పుడు 'జైలర్ 2' రూపొందుతోంది. భారీ అంచనాలున్న ఈ సినిమా ఇప్పటికే 60 శాతానికిపైగా చిత్రీకరణని పూర్తి చేసుకున్నట్టు రజనీకాంత్ తెలిపారు. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.





# నీ జీవితంలో ఒక్క వీరోచిత క్షణమైనా ఉందా?

అనుపమ పరమేశ్వరన్, మలయాళ నటుడు షరాఫుద్దీన్ జంటగా నటించిన చిత్రం 'ది పెట్ డిటెక్టివ్'. ప్రణీశ్ విజయన్ తెరకెక్కిస్తున్న తొలి చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి చిత్రబృందం 'లా లా లా ది పెట్ డిటెక్టివ్' అనే గీతాన్ని విడుదల చేసింది. "నా ప్రియమైన టోనీ. నువ్వు ఒక్క విలువైన కేసునైనా పరిష్కరించావా? అని నేను అడగను కానీ.. నీ జీవితంలో ఒక్క వీరోచిత క్షణమైనా ఉందా?" అంటూ హీరోయిన్ వేసిన ప్రశ్నతో ప్రారంభమైన ఈ పాట "జంతువుల పంజరం మూసేశారు.. కానీ దానిని తీయడానికి ఎవరు ధైర్యం చేస్తారు" అంటూ హీరో డిటెక్టివ్‌గా పెంపుడు జంతువులను వెతికి పట్టుకునే హాస్యభరిత సన్నివేశాలతో ప్రేక్షకులలో నవ్వులు పూయిస్తోంది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలో విడుదల కానుంది.

# నవ్విస్తూనే..

## భయపెట్టే భూతం ప్రేతం



యాదమ్మ రాజు, గల్లి బాయ్ భాస్కర్, ఇమాన్యుయేల్, పవన్ శెట్టి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'భూతం ప్రేతం'. రాజేశ్ ధృవ దర్శకత్వం వహిస్తున్నారు. బి.వెంకటేశ్వర రావు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. "భూతానికి చిక్కిన ఐదుగురు కుర్రాళ్లు.. దాని నుంచి ఎలా బయటపడ్డారు? అనే కథాంశంతో నవ్విస్తూనే, భయపెట్టేలా దీన్ని తీర్చిదిద్దుతున్నాం. త్వరలోనే మరిన్ని వివరాల్ని వెల్లడిస్తామ"ని చిత్ర వర్గాలు తెలిపాయి. బల్వీర్ సింగ్, గడ్డం నవీన్, రాధిక అచ్యుత్ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ప్రేమకథలో దెయ్యాలు

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రలో



ఎం.నాగ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓ..చెలియా'. ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవి ప్రొడక్షన్స్ పతాకాలపై రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం హీరో శ్రీకాంత్ చేతులమీదుగా విడుదల చేసింది. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ.."నాకు టీజర్ నచ్చింది"అన్నారు. ఈ టీజర్ హారర్, లవ్, యాక్షన్ జానర్లను మిళితం చేస్తూ రూపొందించినట్లుగా ఉంది. ప్రేమకథ మధ్యలో దెయ్యాలు ఎలా వచ్చాయనే ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ఆసక్తికరంగా సాగుతోంది.

# బాక్సాఫీస్ దగ్గర.. పవన్ తుపాన్

రాజకీయాల్లో పవన్‌కల్యాణ్ ఒక తుపాన్ అని ఇప్పటికే ఆయన రుజువు చేశారు. ఒక వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పవన్‌ని తుపాన్ అని సంబోధించారు. బాక్సాఫీస్ దగ్గర కూడా పవన్ అంటే ఒక తుపాన్ లాంటి విజృంభణే అని తన సినిమాలతో చాటి చెప్పారు. కొత్త సినిమా 'ఓజీ'తో ఏకంగా ఓ అగ్నిలా చెలరేగేందుకు సిద్ధమయ్యారు. సెప్టెంబరు మాసం తెలుగు సినిమాకి ఎంతగానో కలిసొచ్చింది. వరుసగా విజయాలు నమోదయ్యాయి. ఇదే నెలలోనే వస్తున్న 'ఓజీ' విడుదలకు ముందే బ్లాక్‌బస్టర్ కళని తీసుకొచ్చింది. ఇక రికార్డులు లెక్క పెట్టుకోవడమే మిగిలిందన్నట్టుగా ఉంది ఉత్సాహం. ఓజీ... ఓజీ... ఓజీ... కొన్ని రోజులుగా ఎక్కడికి వెళ్లినా ఈ పేరు వినిపించేది. సినిమా వేడుక ఏదైనా సరే... అక్కడ 'ఓజీ' నినాదం వినిపించేది. అగ్ర కథానాయకుడి సినిమా అంటే అంచనాలు, హైప్ సహజం. కానీ 'ఓజీ' సినిమా హైప్ వేరని ముందస్తు బుకింగ్సే చాటి చెబుతున్నాయి. ముందస్తు టికెట్ అమ్మకాలతోనే రూ.60 కోట్లు వసూళ్లు సొంతమైనట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అభిమానులు, ప్రేక్షకులే కాదు... వాళ్లలో సెలెబ్రిటీలు కూడా కలిసిపోయి సినిమాపై ఆసక్తిని కనబరుస్తూ వచ్చారు. బుధవారం రాత్రి ప్రీమియర్లతోనే 'ఓజీ' సందడి షురూ అయ్యింది.'ఖుషి' తర్వాత మళ్లీ అంత జోష్ 'ఓజీ' విషయంలోనే కనిపించిందని పవన్‌కల్యాణ్ ఇటీవల జరిగిన వేడుకలో చెప్పారు. ఆ జోష్‌కి కారణం పవన్‌కల్యాణ్ - సుజీత్ - తమన్‌ల కలయికే అనేది పరిశ్రమ వర్గాలు చెప్పే మాట. యువ దర్శకుడు సుజీత్.. పవన్‌కల్యాణ్‌కి వీరాభిమాని. 'సాహో' సినిమాతో స్టైలిష్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఒక అభిమాని తాను ఆరాధించే కథానాయకుడితో సినిమా తీస్తున్నప్పుడు సహజంగానే అందరిలోనూ ప్రత్యేకమైన ఆసక్తి ఏర్పడుతుంది. ఒక అభిమానిగా తన హీరోని తెరపై ఎలా చూసుకోవడానికి ఇష్టపడతాడో... అలా చూపించి ఉంటాడని, హీరోయిజం, స్వాగ్, స్టైల్... ఇలా అన్నీ ప్రత్యేకంగా ఉంటాయనే నమ్మకం కలుగుతుంది. పవన్‌కల్యాణ్ - సుజీత్‌కి సంగీత దర్శకుడు తమన్ కూడా తోడు కావడం సినిమాకి మరింత ప్రత్యేకం. మాస్ చిత్రాలకి పెట్టింది పేరు తమన్. పాటలపై ఎంతగా శ్రద్ధ తీసుకొంటారో, ఆయన నేపథ్య సంగీతం అంతకుమించి అనేలా ఉంటుంది. నేపథ్య సంగీతంతో హీరోయిజాన్ని మరో స్థాయికి తీసుకెళుతుంటారు. ఇప్పటికే విడుదలైన 'ఓజీ' పాటలు ట్రెండ్ అయ్యాయి.



ఇక థియేటర్లు మోతెక్కిపోవడమే మిగిలిపోయింది.

### గ్యాంగ్‌స్టర్... ఓజాస్ గంభీర

పవన్‌కల్యాణ్ గ్యాంగ్‌స్టర్ సినిమా చేసి చాలా కాలమైంది. సరైన సమయంలో సుజీత్ సరైన కథని రాసుకుని 'ఓజీ' చిత్రాన్ని తెరకెక్కించారు. ముంబయి, జపాన్‌తో ముడిపడిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. పవన్‌కల్యాణ్ ఓజాస్ గంభీర పాత్రలో తెరపై సందడి చేయనున్నారు. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనపించనున్నారు. పవన్‌కి జోడీగా ప్రియాంక మోహన్ నటించారు. 'ఖుషి' సినిమాని గుర్తు చేస్తూ, ఇందులో ఓ పెద్ద కత్తి పట్టుకుని సందడి చేస్తున్నారు పవన్‌కల్యాణ్. ఇందులో పాత్రలన్నీ ఎంతో స్టైలిష్‌గా కనిపించనున్నాయని ప్రచార చిత్రాలు చాటుతున్నాయి. ప్రకాశ్‌రాజ్, అర్జున్‌దాస్, శ్రియారెడ్డి, హరీశ్ ఉత్తమన్, సుదేవ్ నాయర్, రాహుల్ రవీంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. డి.వి.వి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించారు.